

# పాముకథ

బలా రాధాకృష్ణశర్మ

గేటు ముందు ఆటో ఆగింది.

ఏనుగు బొమ్మతో ఆడుకుంటున్న గోపి ఏనుగెక్కినంత సంతోషంతో "నాన్న....నాన్న ...." అంటూ గేటువద్దకు వచ్చాడు ఐదేళ్లవాడు.

అప్పుడే ఆటోవాడికి డబ్బిచ్చి సూట్‌కేసూ సంచీ చేత్తో పుచ్చుకుని గేటు తెరిచాడు మూర్తి. తెరవడం తరువాయి, కాళ్ళని పెనవేసుకున్న కొడుకుని ముద్దు పెట్టుకున్నాడు. తాను యింట్లోలేంద మూడు రోజులే అయినా, ఎన్నోయేళ్ల తర్వాత చూసినట్టుగా చూశాడు కొడుకుని. సంచీలోంచి బిస్కట్ ప్యాకెట్టూ, ఆపిల్ పండూ తీసి గో చేతిలో పెట్టాడు. మూర్తి గడపయెక్కాడు.

"నాన్నా... మరే.. పాము..." అన్నాడు గోపి పండ కొరుక్కుతింటూ.

గడప యెక్కిన మూర్తి అలాగే నిలబడిపోయాడు. "పామా మనింట్లోకి పామొచ్చిందా? ఎప్పుడొచ్చింది?" అడిగాడు ఆదుర్దాగా.

"నాన్నగార్ని లోపలికి రానివ్వరా... తర్వాత అన్నీ చెపుదు గాని...." అంటూ మూర్తి చేతిలోంచి సూట్‌కేసు తీసుకుం

టింట్లోంచి వీధిలోకి వచ్చిన కమల. చీర బొడ్డులోకి దోపుకునివుంది. ుటబొట్లు ముత్యాల్లా మెరుస్తున్నాయి ముఖం మీద.

"ప్రయాణం కులాసాగా జరిగిందా? వెళ్లినపని కాయా డా?...." అడుగుతోంది కమల.

"ఆ, ఆ" అని సమాధానమిచ్చాడు మూర్తి. మనస్సుమాత్రం ముమీదే వుంది.

"పామంటున్నాదేవిఁటి గోపి...మనింట్లోకి రాలేదు గదా?" ఫాలో కూర్చుంటూ అడిగాడు మూర్తి.

అతని మాటల్లో ఆందోళన గూడు కట్టుకుని వుండడం పసి ట్టకపోలేదు కమల. "వచ్చీ రాగానే వాడు చెప్పడం, మీరేమో ంగారు పడడం.... బాగానేవుంది వరస..." లేని విసుగుని తెచ్చి ట్టుకుని అంది. వంటింట్లోకివెళ్లి, రెండు నిమిషాల్లో భర్తవద్దకు చ్చింది, కాఫీ గ్లాసుతో

"మీరింకా పాము గురించే ఆలోచిస్తూ కూచున్నారా యేవిఁటి... ర్టుకూడా విప్పలేదు. రాత్రంతా బస్సులో ప్రయాణంచేసివచ్చారు..."

పండు సగం తిని, బిస్కెట్ ప్యాకెట్టు విప్పుతూ, "నాన్నా.... రే.... పేద్ధపాము...." అన్నాడు గోపి.

"కొండపక్కన యిల్లాయె యిది. పాములు రాకుండా ంటాయా యేవిఁటి? వస్తుంటాయి పోతుంటాయి....కాఫీ తాగండి, ల్లారిపోతుంది." ఆమె అతని పక్కన కూర్చుంది.

"తాగుతాగాని, పాముని చంపేశారా?" అడిగాడు మూర్తి. తనిలో పుట్టిన అదురు యింకా తగ్గుముఖం పట్టినట్టు లేదు. కాఫీ ాగుతూ భార్యవంక చూశాడు, పాము కథ చెప్పమన్నట్టుగా.

"నిన్న సాయంకాలం దీపాలు పెట్టేవేళ ఎక్కడినుంచో చ్చింది పాము. కొండవైపునుంచే అనుకుంటా మరి..."

"అది రావడం ఎవ్వరూ చూళ్లేదా?"

"నేనప్పుడు బాత్‌రూంలో వున్నాను. గోపీయేమో హాల్లో ూచుని ఆడుకుంటున్నాడు పక్కింటి పిల్లలతో. మన పాలమ్మాయి ూసిందట పాము రావడం. పాము పామంటూ అది యిల్లదిరి పొయ్యేలా కేకలు పెట్టడంతో, ఆడుకుంటున్న పిల్లలు కూడా పాము ామంటూ కేకలు పెట్టారు..."

"పక్కింటి బామ్మగారిచేత గోపికి విభూది పెట్టించావా, వాడు డుసుకున్నాడేమో!"

"వాడా! దడుసుకోవడమా! మీ కంటె వెయ్యిరెట్లు నయం..."

మూర్తి మందహాసం చేశాడు కొడుకుని చూసి. అయినా అతని అదురు మాత్రం పూర్తిగా తగ్గలేదు.

కమల మళ్లీ చెప్పడం మొదలు పెట్టింది.

"వాడు వీధిలోకి పరుగెత్తబోతుంటే నేను బాత్‌రూంలోంచి హాల్లోకి వచ్చాను. వచ్చి చూద్దును గదా, మన గేటుముందర జనం మూగున్నారు. కొందరైతే కర్రలు పుచ్చుకుని అటూ యిటూ తిరగ సాగారు. మీరు లేరు గాని, ఆ దృశ్యం చూడవలసింది.. ."

"ఇంతకూ పాముని చంపారా లేదా?"

"అది కనిపిస్తేగా చంపడానికి.."

"ఎవరింట్లోకి పోలేదుగదా..." మూర్తి మాటలో అసహనం, ఆదుర్దా తొంగి చూశాయి.

"మీరు మరీను... ఎవరింట్లోకన్నా వెళ్లింటే ఇంతసేపక్కడ కూచుంటుందా యేవిఁటి ?

"అయితే ఎటుపోయిందని ?"

"నేననుకోవడం మన పక్కింటి గేటుముందు యిటికరాళ్లగుట్ట వుంది చూశారు...అందులోకి వెళ్లుండాలి..."

గోడగడియారం తొమ్మిది కొట్టడంతో, మూర్తి యీ లోకం లోకి వచ్చాడు. లేకపోతే, మరికొన్ని యక్షప్రశ్నలు వేసివుండేవాడే.

"అప్పుడే తొమ్మిదయిందీ..ఇంకా కూర వుడకాలి, పులుసు కాగాలి..." అంటూ కమల వంటింట్లోకి వెళ్లింది.

బద్ధకంగా లేచి మూర్తి గదిలోకి వెళ్లాడు. కొన్ని క్షణాలు అనంతకాల వాహినిలో కలిసిపోయాయి. ఆఫీసుకి వేళవుతోందని గొణుక్కుంటూ గదిలోంచి బయటపడి, బాత్‌రూంకి దారి తీశాడు. తండ్రిని చూడగానే తింటున్న బిస్కెట్టు కింద పారేసి గోపి, "నాన్నా...పాఫే...బెల్లులా..." ఏమిటో యింకా చెపుతూనేవున్నాడు. అవి వినిపించుకోకుండా చరచరా ముందుకి వెళ్లాడు మూర్తి.

అతని మనస్సు పాముని గురించే ఆలోచిస్తోంది. అది ఎవ రింట్లోనైనా తిష్ట వేసిందా? లేకపోతే రాళ్లగుట్టలో నిద్రపోతోందా? ఒకవేళ వచ్చిన దారినే వెళ్లిపోయిందా ? వెడితే ఎక్కడికి వెళ్లుం టుంది? మళ్లీ వస్తుందేమో! చూసినవాళ్లు చంపకుండా ఎందుకు విడిచిపెట్టినట్టు ?...రకరకాల ప్రశ్నలు అతని మెదడుని తొలిచివేస్తు న్నాయి. ప్రత్యుత్తరం మాత్రం చిక్కు ప్రశ్నగా నిలిచిపోయింది.

భోజనం చేస్తూన్నంతసేపూ పరధ్యాసగా వున్నట్లే కనిపించాడు మూర్తి. మజ్జిగ పోసుకున్నాడు. ఆఖరి ముద్ద చేతిలో వుండగా

"అసలు సంగతి మీతో చెప్పడం మరిచిపొయ్యాను'' అంటూ కమల మొదలు పెట్టింది.

మూర్తి కళ్ళల్లో కొత్తకాంతి కనిపించింది. కళ్లు పెద్దవి చేసుకుని చూశాడు భార్యను.

"నలుగురూ కర్రలు పుచ్చుకుని ఆ రాళ్లగుట్ట చుట్టూ తిరుగుతూ గుట్టని బలంకొద్దీ కర్రలతో కొట్టారు. కొందరైతే రాళ్ల సందుల్లో కర్రలు పోనిచ్చి రాళ్లని ఎడం చేసి చూశారు. ఆ పాము ఏ మూల నక్కిందో యేమిటో, అది మాత్రం ఎవరి కంటా పడలేదు. ఇదంతా చూస్తున్న మన గోపి, వాడికేం తోచిందో యేమిటో, బుడు బుడుమంటూ వంటింట్లోకి వెళ్లి అట్లకాడ తీసుకుని వీధిలోకి బయలుదేరాడు. వాడి వెనకాలే నేను వెళ్లి, చేతిలోంచి అట్లకాడ తీసుకున్నా. తీసుకున్నానని ఎంతయేడ్చాడనుకున్నారు...పామక్కడ లేదురా, అదెక్కడికో వెళ్లిపోయిందిరా అంటే వింటేనా! దాన్ని కొడతానంటూ కూచున్నాడు. వాణ్ణి సముదాయించి ఇంట్లోకి తీసుకు వచ్చేసరికి నాకు తల ప్రాణం తోకకు వచ్చినంత పనయింది. పాముని చంపుతా, చంపుతా నంటూ ఒకటే మొండిపట్టు పట్టాడు..."

అప్పుడక్కడికి వచ్చిన గోపిని చూసి వాడి ధైర్యాన్ని తలుచుకుని కమల ఎంతగానో మురిసిపోయింది. "మగధీరుడనిపించుకున్నాడు'' అన్నాడు మూర్తి ముక్తసరిగా. భార్యను సంతోషపెట్టాలని అన్నట్టుగా కనిపించింది కాని, అతని కా సంగతి నిజంగా సంతోషం కలిగించినట్టు కనిపించలేదు.

ఆఫీసుకి వెడుతూ కూడా దారిలో మూర్తి ఆలోచిస్తూనే వున్నాడు. పాము విషజంతువే. సందేహం లేదు... అది కనక కాటు వేసిందంటే ఎలాంటి మనిషైనా తట్టుకోలేడు. అంతమాత్రాన దాన్ని చంపాలా? అది ఎవర్నీ కరవలేదు. ఎవరింటికీ పోలేదు. మనుషుల అలికిడికి కాబోలు, ఎందుకో వచ్చిన పాముకాస్తా రాళ్ళగుట్టలో తల దాచుకుంది. అలా ఎక్కడో దాక్కున్న పాముని బయటికి రప్పించి చంపవలసిన అవసరమేముంది? పామంటే మనిషికింత ద్వేషమా!.... బొడ్డూడని మా గోపికూడా పాముని చంపాలని బయల్దేరాడా?.....

ఆఫీసులో సీట్లో కూర్చున్నాడు మూర్తి. ఆలోచనలన్నీ పాము మీదే వున్నాయి. గత్యంతరం లేక కళ్ళని టేబిలుమీదవున్న ఫైలుమీద నిలిపాడు. ఫైలు భూతంలా కనిపిస్తోంది.

ఇంతలో ప్రతిరోజూ కాఫీ తీసుకువచ్చి టేబిలు మీద పెట్టే కుర్రాడు "సార్, సార్'' అన్నాడు.

మూర్తి తల పైకెత్తి "వద్దులే'' అన్నాడు.

"అయ్యగారెందుకో యివాళ్ల విసుగ్గావున్నారు'' గొణుక్కుంటూ పక్కసీటుకి వెళ్లాడతను.

ఫైలులో మూర్తి చూస్తున్నది ఒక కంట్రాక్టరు సమర బిల్లు. ఆ బిల్లుని ఎంత త్వరగా పాసు చేస్తే అందరికీ అంత దన్నట్టుగా దాన్ని తనకిస్తూ మేనేజరు సలహా యిచ్చాడు. అదే సరిగా అర్థం కాలేదు మూర్తికి కాని ఆ బిల్లు బుసలు కొడు పాములా కనిపిస్తోందతని కంటికి; దాని దగ్గరికి వెళ్ళ భయపడిపోతున్నాడు. బిల్లుమీద ఏదో రాయాలనుకున్నాడు. వణికింది. ఎలాగో శక్తినంతా కూడగట్టుకుని తీరా రాయబోయే పెన్నులో సిరా లేదన్న విషయం తెలియవచ్చింది. "ఛీ ఛీ విఘ్నాలే'' అనుకుని వంచినతలను పైకెత్తాడు.

"మూర్తిగారూ, ఏమిటి విశేషాలు? మూడ్రోజులుగా లేనట్టున్నారు?'' ఇది రావు కంఠం.

చూస్తున్న ఫైలుని అలాగే వదిలేసి, తెచ్చి పెట్టుక నవ్వుతో "కూచోండి'' అన్నాడు. "కులాసాగా వున్నారా అడిగాడు.

రావుని చూడగానే స్మృతిపథం లోంచి మరుగున పడిపోత ఆ పాము నేనున్నానంటూ మళ్లీ పైకి వచ్చింది.

రావూ మూర్తీ ఒకే సెక్షన్లో పని చేస్తున్నారు. వాళ్ విద్యార్హతలూ, ఉద్యోగానుభవం యించు మించు ఒకటే. అ రావుకి ఊళ్లో పలుకుబడి యెక్కువ. ఆఫీసులో కూడా అతని మా సాధారణంగా తిరుగనేది వుండదు. చివరికి మేనేజరు కూడా అ మాటకు తల వూపుతూ వుంటాడు. అంత పలుకుబడికి కారణ వస్తుతః ధనవంతుడు. కొంచెం ఉదారస్వభావం కలవాడు. నలుగ తక్కువ వడ్డీకి అప్పులు పెడతాడు. ఊళ్లో పరపతి వున్నవాడు కన మిత్రుల పనులు చేసిపెడుతూ, తలలో నాలుకలా మెలుగు వుంటాడు. అందువల్ల అతనికి సంబంధించిన ఆఫీసు కాగితాల అప్పుడప్పుడు వాళ్లు చూసిపెడుతూ ఆ విధంగా అతని ర వుంచుకోరు.

అందరికీ ఆపద్బాంధవుడుగా కనిపించే రావు తనకు మా ఎందుకు పాములా కనిపిస్తున్నాడు? మూర్తి యీ ప్రశ్న వేసు న్నాడు. అతను తనకేమీ అపకారం చెయ్యలేదు...ముందేమన చేస్తాడేమో...

రావుని చూడగానే తమ ఆఫీసులో వచ్చేవారం మొదట్లో జర బొయ్యే ఇంటర్వ్యూ గుర్తుకి వచ్చింది మూర్తికి. పి. ఆర్. వ పోస్టుకి దరఖాస్తు పెట్టుకుని ప్రయత్నించే వాళ్లలో వాళ్లిద్దరితోపా మరికొందరూ వున్నారు. అయితే రావుకి గల పలుకుబడి కారణం ఆ పదవి రావుకే వస్తుందని మూర్తి గట్టి నమ్మకం. అతను కన ఇంటర్వ్యూకి హాజరు కాకపోతే, అప్పుడా ఉద్యోగం తనకే ఖా మనుకున్నాడు. అందుకనే మూర్తి కంటికి రావు పాములా కనిపించాడ

"మా చెల్లెలికి సంబంధం చూడ్డానికి రమ్మని మా నాన్నగారు రాశారు. మా వూరు వెళ్లొచ్చాను." అన్నాడు మూర్తి.

"కుదిరిందా ?"

"కుదిరినట్టే."

"శుభం...త్వరలోనే మాకు పెళ్లి భోజనం వుందన్నమాట!"

మూర్తి చిరునవ్వు నవ్వి, "మీ సహాయం కావల్సి వస్తుంది" వు కళ్ళలోకి చూశాడు.

"అలాగే లెండి...అందులోనూ శుభకార్యానికి చేసిందే నిజమైన స మనుకోండి..."

రావు మాటలు మూర్తికి ఎంతో తృప్తినిచ్చాయి. తలమీది ని తీసి కిందపెట్టినట్టు ఒక అనుభూతి కలిగింది. తాను రావుని గా తలచుకుని భయపడిపోయినందుకు సిగ్గుపడ్డాడు.

"ఏవిఁటి, అంత దీక్షగా చూస్తున్నారు? ఆ ఫైలెవరిదేవిఁటి?" డు రావు మాటవరసకి.

జవాబు చెప్పక తప్పలేదు. తడబడుతూ ఏదో చెప్పాడు ర్తి.

"చూడండి మూర్తిగారూ...ఆ కంట్రాక్టరు నాకు తెలిసినవాడే. మంది కంట్రాక్టర్ల కంటె ఎంతో మంచివాడు. నిక్కచ్చి మనిషి. పూర్తిచేసి డబ్బడుగుతాడు. చేసేది వ్యాపారం. ఎంతమంచి నా లాభం లేందే సెట్టి వరద పోడుగదా..."

"అయితే బిల్లు పాసు చెయ్యమంటారా?"

"మీకు తృప్తి కలిగితేనే పాసు చెయ్యండి. అంతే కాని మాటానికి పోయి పనిలో మాత్రం పొరపాటు చెయ్యకండి."

రావు మీద సదభిప్రాయం కలిగింది మూర్తికి. అతను యింత వాడా? అతన్ని గురించి తాను విన్న కొన్ని విషయాలు వట్టి ాలేనా? అసూయకొద్దీ ఎవరైనా కల్పించిన విషయాలా అవి? అనుకున్నాడు గాని, రావు మూర్తి కంటికి పాములా కనిపించాడు ఇంటర్వ్యూ గుర్తుకి వచ్చేసరికి.

ఆ తర్వాత ఎవరి పనిలో వాళ్లు మునిగిపొయ్యారు. సాయం మయింది. ఇంటికి వెళ్లాలని సీట్లోంచి లేచాడు మూర్తి. అప్పటికే వరు సహోద్యోగులు వెళ్లిపొయ్యారు. ముఖం కడుక్కుని రావు దువ్వుకుంటున్నాడు.

ఇంటికి బయలుదేరిన మూర్తి రావు సీటువద్ద ఆగి నవ్వుతూ స్తాబవుతున్నారు. ఎక్కడన్నా పార్టీయా ?" అన్నాడు.

"పెళ్లి రిసెప్షన్."

"మీ కెక్కణ్ణుంచో టెలిగ్రాం వచ్చింది సార్" అంటూ ఘరు గదిలోంచి వచ్చిన ప్యూను రావుకి టెలిగ్రాం యిచ్చాడు.

ఎప్పుడూ నవ్వుతూ పేలుతూ కనిపించే రావు వణుకుతున్న లతో టెలిగ్రాం తీసుకుని చదువుకున్నాడు. అంతే. అతని కళ్ల నీటి బుంగలయ్యాయి. వెక్కి-వెక్కి- ఏడవసాగాడు. అప్పుడు మూర్తి ఆ టెలిగ్రాముని చూశాడు. ఆపుకోలేనంతటిదుఃఖం వచ్చిందతనికి. "ఈ వయస్సులో మీకు రావలసిన కష్టం కాదిది... మీకు అన్యాయం చేశాడు... ఆ పాడు దేవుడు... ఊరుకోండి రావుగారు.... ఇప్పుడే మీరు ధైర్యంగా వుండాలి..." అప్రయత్నంగా అనునయవాక్యాలు మూర్తి నోటివెంట వచ్చాయి.

మరికొన్ని క్షణాల్లో రావుగారి భార్య మగపిల్లాణ్ణి కని మరణించింద' అనే విషాద వార్త ఆఫీసంతా వ్యాపించింది. ఉన్న నలుగురూ అక్కడికి చేరారు. ఆ నలుగురూ అనుకున్న మాటల్నిబట్టి రావు కుటుంబ విషయాలు మూర్తికి తెలిశాయి. రావుకి ముసలి తల్లి వుంది. ఇద్దరు ఆడపిల్లలు...అవిటి అన్నయ్య...రావుపట్ల మూర్తికి నిజంగానే జాలి కలిగింది.

దుఃఖంలోంచి ఎలాగో తేరుకున్న రావు, "మూర్తిగారూ, యింటిపద్ద మీకేమీ పనిలేకపోతే, నాతోపాటు స్టేషన్‌దాకా వస్తారా?" అడిగాడు. సహర్షంగా తన అంగీకారాన్ని తెలిపాడు మూర్తి.

ఆ సాయంకాలం రావు తన భార్య మరణించిన ఊరికి బయలుదేరాడు,ముసలి తల్లినీ పిల్లల్నీ వెంట బెట్టుకుని.

రావుని చూసేకొద్దీ మూర్తికి చెప్పలేనంత జాలి కలిగింది.

రైలు కదలబోతుంటే మూర్తి కళ్లు నీళ్లతో నిండిపోయాయి. "ధైర్యంగా వుండాలి మీరు... మీరుకనక కంట తడిపెడితే, పిల్లలు మరీ దిగులు పడతారు..." అన్నాడు.

గార్డు పచ్చజెండా చూపాడు.

అంత దుఃఖంలోనూ రావు "విష్ యూ సక్సెస్" అన్నాడు. మూర్తి వెర్రివాడిలా చూశాడు రావుని. "నాకింక జీవితంలో ఆసక్తి తగ్గిపోయింది... ఇంటర్వ్యూకి రాను... మా అన్నయ్యను చూస్తూ వుండండి... విష్ యూ.... అంటున్నాడు రావు, రైలు కదులుతూ వుండగా. రైలుతోపాటు నడుస్తూ, "రావుగారూ... మీరు...." అంటున్న మూర్తి మాటలు వినిపించలేదు. అప్పుడే రైలు ప్లాటుఫారం దాటింది.

నీరసంగా యిల్లు చేరుకున్న మూర్తి గేటు తెరుస్తుంటే, "నాన్నా ...మరే...పామే...పోయింది..." అన్న గోపి మాటలు వినిపించాయి. "ఇప్పటికైనా మీరు కుదుటపడండి. ఆ పాము వచ్చిన దారినే వెళ్లిపోయింది." అంది భార్య.

పాముని ఎవ్వరూ చంపనందుకు సంతోషించాడు మూర్తి. అది ఎవ్వరికీ అపకారం చెయ్యనప్పుడు, దాన్ని ద్వేషించడమో, చంపడమో ఎంతపాపం! అనుకున్నాడు. అలాగే... సాటిమనిషిని పాముగా తలచుకుని ద్వేషం, కోపం పెంచుకోవడం ఎంత అవివేకం....

"మిమ్మల్నే.... ఏవిఁటలా వున్నారు? ఇంకా పాముని గురించే ఆలోచిస్తున్నారా?" అడిగింది కమల.